ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరుగుతున్న 23వ ఆసియాన్-ఇండియా శిఖరాగ్ర సదస్సు, 21వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈరోజు పాల్గొంటారు.

2. న్యూఢిల్లీలో జరిగే భారతీయ వైద్య పరిశోధన మండలి - జాతీయ మలేరియా పరిశోధన సంస్థ స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

3. ఉత్తరాఖండ్‌లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 12 మంది మృతి చెందగా, మరో 31 మంది గాయపడ్డారు.

4. దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుఫాను తీవ్ర రూపం దాల్చింది. శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు, తుని మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

PM MODI-MANILA SUMMITS

ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరుగుతున్న 23వ ఆసియాన్-ఇండియా శిఖరాగ్ర సదస్సు, 21వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈరోజు పాల్గొంటారు.

2026 సంవత్సరానికి ఆసియాన్ చైర్మన్‌షిప్ హోదాలో ఫిలిప్పీన్స్ ఈ రెండు సదస్సులను నిర్వహిస్తోంది. ఈ శిఖరాగ్ర సదస్సుల సందర్భంగా.. ప్రాంతీయ దేశాల కూటమితో భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై, పరస్పర ప్రయోజనాలున్న రంగాల్లో సహకారాన్ని విస్తరించడంపై ఆసియాన్ నాయకులతో ప్రధాని మోదీ చర్చిస్తారు. 23వ ఆసియాన్-ఇండియా సదస్సులో భాగంగా.. ఆసియాన్-ఇండియా కార్యాచరణ ప్రణాళిక అమలులో సాధించిన పురోగతిని సమీక్షించడంతో పాటు, భవిష్యత్తు సహకార మార్గాలపై నేతలు చర్చిస్తారు. అలాగే ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలపై చర్చించడానికి వేదికగా నిలిచే 21వ తూర్పు ఆసియా సదస్సులోనూ ప్రధాని పాల్గొంటారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, భద్రత, సహకారంపై ఈ చర్చలు ప్రధానంగా కేంద్రీకృతమై ఉండే అవకాశం ఉంది. కాగా, భారత్, ఆసియాన్ దేశాలు 2026వ సంవత్సరం 'ఆసియాన్-ఇండియా సముద్ర సహకార సంవత్సరంగా' పాటిస్తున్నాయి.

NSD

ICMR- NIMR CELEBRATION

న్యూఢిల్లీలో జరిగే భారతీయ వైద్య పరిశోధన మండలి - జాతీయ మలేరియా పరిశోధన సంస్థ స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొంటారు. మలేరియా, సంబంధిత రంగాలలో ఈ సంస్థ పరిశోధనలు, సేవల ద్వారా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడాది పొడవునా వేడుకలు జరుగుతాయి. ఈ ఐదు దశాబ్దాల ప్రయాణాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రత్యేక పోస్టల్ స్టాంప్ షీట్‌ను విడుదల చేస్తారు.

NSD

BHUPENDER- COP31 MEETINGS

టర్కీలోని అంటాల్యలో జరుగుతున్న COP31 సదస్సు సందర్భంగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్.. ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల కార్యదర్శి సైమన్ స్టిల్‌తో భేటీ అయ్యారు. వాతావరణ చర్చల ప్రక్రియను

సరళీకరించడం, అమలు మార్గాలు, సముచిత పరివర్తన, వాతావరణ ఆర్థిక సహాయం, తదితర అంశాలపై వీరు చర్చించారు. UNFCCCతో నిర్మాణాత్మకంగా వ్యవహరించేందుకు భారత్ కట్టుబడి ఉందని భూపేందర్ యాదవ్ తెలిపారు.

బైట్ ... భూపేందర్ యాదవ్

NSD

NITI AAYOG - NATIONAL WORKSHOP

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్ల పాలనా అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకునేలా నీతి ఆయోగ్ ఐదు జాతీయ కార్యశాలల సిరీస్‌ను నేడు ప్రారంభించనుంది. 'మిషన్‌గా నాయకత్వం' అనే తొలి వర్క్ షాప్ న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనుంది. 2001 గుజరాత్ భూకంపం తర్వాత కచ్ పునర్నిర్మాణం, కోవిడ్-19 ఎదుర్కొన్న తీరు, లఖ్‌పతి దీదీ కార్యక్రమం, అంతరిక్ష రంగాన్ని ప్రైవేటీకరించడం వంటి కీలక పాలనా అనుభవాలను ఈ వర్క్‌షాప్‌లో చర్చిస్తారు. అక్టోబర్ 7 నాటికి మోదీ ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ పాలనా శైలిని సివిల్ సర్వెంట్స్, విద్యాసంస్థలు, విద్యార్థులకు కేస్ స్టడీస్‌గా అందించేందుకు ఈ సిరీస్ దోహదపడుతుందని నీతి ఆయోగ్ తెలిపింది. వచ్చే ఏడాది అక్టోబరు వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి.

NSD

UP-ELECTORAL-ROLL

ఉత్తరప్రదేశ్‌లోని 75 జిల్లాల్లోని మొత్తం 403 అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటర్ల జాబితాను ఈరోజు ప్రచురిస్తారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు.. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నవ్‌దీప్ రిన్వా తెలిపారు. ఈ సమావేశాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతులను ప్రతినిధులకు అందజేయడంతో పాటు, స్పెషల్ సమ్మరీ రివిజన్-2027 ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను వివరిస్తామని పేర్కొన్నారు.

NSD

UTTARAKHAND ROAD ACCIDENT

ఉత్తరాఖండ్‌లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 12 మంది మృతి చెందగా, మరో 31 మంది గాయపడ్డారు. తేహ్రీ జిల్లాలోని గులార్ సమీపంలో హరిద్వార్ నుండి బద్రినాథ్ వెళ్తున్న ప్రయాణికుల బస్సు అదుపుతప్పి దాదాపు 100 మీటర్ల లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, 25 మంది గాయపడ్డారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను రిషికేశ్‌లోని ఎయిమ్స్, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సనందిస్తున్నట్లు తేహ్రీ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర సింగ్ నేగి తెలిపారు. మరో ఘటనలో.. రుద్రప్రయాగ్ జిల్లాలోని అగస్త్యముని బ్లాక్‌లో పెళ్లి వేడుక ముగించుకుని వస్తున్న వాహనం లోయలో పడిపోవడంతో నలుగురు మృతి చెందగా, ఆరుగురు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని శ్రీనగర్ బేస్ ఆసుపత్రికి తరలించారు.

ఉత్తరాఖండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవించడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

NSD

BADRINATH-CLOSURE

వైదిక మంత్రోచ్చారణలు, ప్రత్యేక ధార్మిక సంప్రదాయాలతో బద్రీనాథ్ ధామ్ తలుపులు నిన్న మూసివేయడంతో ఈ ఏడాది చార్ ధామ్ యాత్ర ముగిసింది. బద్రీనాథ్ ఆలయ ద్వారాల మూసివేత సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ ఏడాది చార్ ధామ్ యాత్రను దేశ విదేశాల నుంచి వచ్చిన 65 లక్షలకు పైగా యాత్రికులు దర్శించుకున్నారు.

NSD

IMD

దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుఫాను తీవ్ర రూపం దాల్చింది. శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు - తుని మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ తుఫాను ప్రభావంతో గంటకు 120 నుండి 145 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, తీర ప్రాంత జిల్లాల్లో

భారీ నష్టం వాటిల్లవచ్చని హెచ్చరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని ఆదేశించారు.

BYTE- IMD DG

NSD

RUSSIA-UKRAINE ATTACK

రష్యాలోని క్రైమియా ద్వీపకల్పాన్ని ప్రధాన భూభాగంతో కలిపే కెర్చ్ జలసంధి వంతెనపై ఉక్రెయిన్ మరోసారి దాడి చేసింది. ఈ దాడి కారణంగా వంతెనపై రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు రష్యా అధికారులు తెలిపారు. ఇదిలాఉంటే, చమురు శుద్ధి కర్మాగారాలపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడికి పాల్పడింది. 2022లో పూర్తి స్థాయి యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇదే అతిపెద్ద దాడి అని రష్యా పేర్కొంది. ఉక్రెయిన్ ప్రయోగించిన 1,300లకు పైగా డ్రోన్లను కూల్చివేశామని రష్యా వెల్లడించింది. మరోవైపు, రష్యా రాజధాని మాస్కోను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ దాదాపు 200 డ్రోన్లతో రాత్రి సమయంలో దాడికి యత్నించగా, వాటిలో 20 డ్రోన్లను రష్యా గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయి.

NSD

Prime Minister Narendra Modi will participate in the 23rd ASEAN-India Summit and the 21st East Asia Summit in Manila, Philippines, today. The two summits are being hosted by the Philippines under its ASEAN Chairmanship for 2026. More from our correspondent:

[V/C - ISHFAQ SHAH - 40 SECS]

During the summits, The Prime Minister is scheduled to engage with ASEAN leaders on strengthening India's Comprehensive Strategic Partnership with the regional grouping and expanding cooperation in areas of mutual interest. At the 23rd ASEAN-India Summit, leaders will review progress in implementing the Comprehensive Strategic Partnership, including the ASEAN-India Plan of Action 2026-2030, and discuss the future direction of cooperation. The Prime Minister will also attend the 21st East Asia Summit, which provides a platform for discussions on regional and global developments. The discussions are expected to focus on peace, stability, security and cooperation in

the Indo-Pacific region. ISHFAQ SHAH, AKASHVANI NEWS MANILA PHILIPPINES.

Prime Minister Modi visited the Khalsa Diwan Gurudwara in Manila this morning, and led the foundation-stone laying ceremony for the redevelopment of the Gurudwara in the presence of Panj Pyare. Several dignitaries including Senator Francis Joseph Escudero and Mayor of Manila City, Francisco Isko Moreno were present on the occasion.

ANAND DP-I 17/11/2026

ICMR- NIMR CELEBRATION

President Droupadi Murmu will attend the inaugural Ceremony of Golden Jubilee Celebrations of Indian Council of Medical Research - National Institute of Malaria Research (ICMR- NIMR) in New Delhi.The Golden Jubilee marks the completion of fifty years of the Institute's research and activities in the field of malaria and related areas. The year-long celebrations will commence with this inaugural function.

The event will provide an occasion to mark the Institute's five-decade journey and present an overview of its work and achievements. As part of the Golden Jubilee commemoration, a Commemorative Postage Stamp Sheet will be released by the President. The ICMR-NIMR Coffee Table Book and "NIMR@50: Five Decades of Science, Service and Impact" will also be released during the function.

<><><>Anand/0833 Hrs

SANJIO EP-I 16.11.2026

BHUPENDER- COP31 MEETINGS

Environment, Forest and Climate Change Minister, Bhupender Yadav today met with United Nations Framework Convention on Climate Change (UNFCCC) Executive Secretary, Simon Stiell on the sidelines of ongoing COP31 in Antalya, Turkiye. During the meeting their conversations focused on simplifying the negotiations process with emphasis on means of implementation, just transition, adaptation, and climate finance. In a social media post, he said that India remains committed to engaging with UNFCCC constructively, extending all required support.

Meanwhile, the Minister also met COP31 President Negotiations, Chris

Bowen on the sidelines of COP31 in Antalya today. Mr Yadav said that during the meeting they had a detailed discussion on the ongoing negotiations with matters related to mitigation, adaptation and climate finance. He also assured India's support and its constructive role to the Presidency in the ongoing negotiations towards positive solutions.

<><>ARZOO/2102

BISHAL :: MADHVI DP-I 17.11.2026
UTTARAKHAND ROAD ACCIDENT

In Uttarakhand, 12 people have been killed and 31 others injured in two separate road accidents over the past 12 hours.

In the first accident, a passenger bus travelling from Haridwar to Badrinath plunged into a nearly 100-metre-deep gorge near Gular in Tehri district early this morning. Eight people lost their lives, while 25 passengers sustained injuries. As soon as the incident was reported, teams from the State Disaster Response Force (SDRF), police and local residents reached the spot and launched rescue operations. Despite the difficult terrain, teams rescued the injured and took them to hospitals. Tehri Additional District Magistrate Shailendra Singh Negi said the injured are being treated at AIIMS Rishikesh and the Government Hospital in Rishikesh.

BYTE: SHAILENDRA SINGH NEGI, ADDITIONAL DISTRICT MAGISTRATE, TEHRI

Meanwhile, four people were killed and six others injured in another road accident in the Kyunja Valley of Rudraprayag district last night. The accident occurred on the Kandara Road in Augustmuni block, where a vehicle carrying people returning from a wedding ceremony in Pokhri plunged into a deep gorge. Ten people were travelling in the vehicle. Police, SDRF personnel and residents launched a rescue operation and shifted the injured to hospitals. Four seriously injured people have been referred to Srinagar Base Hospital. Police are investigating the cause of the accident.

Anil Dutt Sharma/ Dehradun/ MAIL/ 0961 HRS

ANAND DP-I 17/11/2026
REV PM - UTTARAKHAND

Prime Minister Narendra modi has expressed grief over the loss of lives due to a mishap in Tehri Garhwal district of Uttarakhand. In a social media post, Mr Modi extended his condolences to the bereaved families in

this hour of grief. The **Prime Minister also prayed** for the speedy recovery of the injured.

<><>SAMARTH/1020 HRS

ANAND MP- I 17-11-26'

NITI AAYOG - NATIONAL WORKSHOP

NITI Aayog will today launch a series of five National Workshops to draw lessons from Prime Minister Narendra Modi's twenty-five years as Head of Government. The workshops will focus on five themes: Leadership as Mission, Governance as Delivery, Development as Inclusion, Civilisational Identity and India's Global Role. The series will continue until October next year. The first workshop, titled 'Leadership as Mission', will be held today at Bharat Mandapam in New Delhi. It will feature first-hand accounts of key governance initiatives, including the reconstruction of Kutch following the 2001 earthquake, India's response to COVID-19, the Lakhpati Didi initiative and the opening up of the space sector.

Prime Minister Narendra Modi completed twenty-five years as Head of Government on the 7th of October this year. He first assumed office as Chief Minister of Gujarat on the 7th of October 2001 and served in the post for more than twelve years. He became the Prime Minister of India in May 2014 and is currently serving his third successive term. According to NITI Aayog, this marks the longest continuous tenure at the head of an elected government in India. The governance approach during this period has been guided by the principle of 'Pradhan Sevak', which emphasises that every government office exists to serve citizens. The principles of Antyodaya, Jan Bhagidari and 'Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas' have also been highlighted as key elements of this approach.The vision of Viksit Bharat by 2047 provides a long-term goal for the country's development as India approaches the centenary of its Independence. The series aims to document experiences and translate them into case studies, research papers and learning material for civil servants, academic institutions, students and the wider public.

<><>CB/NARGIS/ANUPAM/0703HRS

BADRINATH DHAM

The Char Dham Yatra for this year has concluded with the closure of

Badrinath Dham yesterday for the winter season with full rituals, Vedic chanting and religious traditions. A large number of devotees were present on the Badrinath temple premises on the occasion of the closure of the portals. More than 65 lakh pilgrims from across the country and abroad visited the four sacred shrines during this year's Char Dham Yatra.

BISHAL DP-II 17.11.2026
RUSSIA-UKRAINE ATTACK

Ukraine has struck the bridge connecting the Crimean Peninsula with mainland Russia across the Kerch Strait. The attack took place late last night, a day after a similar strike. Russian authorities said traffic on the bridge has been suspended. Russia also reported Ukrainian drone attacks on oil refineries, describing yesterday's assault as the largest since the beginning of the full-scale war in 2022. Moscow claimed to have intercepted over 1,300 Ukrainian drones.

Meanwhile, Ukraine targeted Moscow with nearly 200 drones overnight. Russian air defences reportedly intercepted 20. In retaliation, Russia struck two bridges over the Dnipro River in Kyiv, damaging critical infrastructure and disrupting water and heating supplies. Both sides continue to exchange attacks amid escalating tensions.

GAURAV/NET/1028 HRS